సంపుటి - 6 అక్టోబర్-2022 సంచిక - 3

# జీవస్వరం

ఆధ్యాత్మిక మాస పత్రిక


తండ్రి గారి సందేశం.......................................3

ప్రార్థన .......................................5

విశ్వాసి జీవిత సాక్ష్యం .......................................7

పునీత మార్గరేట్ మేరి అలకోక్వె .......................................9

బైబిల్ దర్శనం.......................................11

శుభవచనం బైబిల్ క్విజ్.......................................15

ఇంద్రధనుస్సు.......................................17

ఏంజెల్స్ కార్నర్.......................................18

యువ స్పంపద .......................................19

బైబిల్ దృశ్యమాలిక.......................................20

శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు.......................................23















**ముద్రణానుమతి**

**బిషప్ ప్రిన్స్ అంతోని గారు**

**ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు**



**సంపాదక వర్గం**

ఫాదర్ సిజో
ఫాదర్ ఎబిన్
సిస్టర్ హృదయ ASMI
సిస్టర్ క్రిస్టీన CMC
Mr. M. సత్యం
Mr. J. లూర్థు స్వామి
Mrs. K. శ్రీలత



**జీవస్వరం**
**బిషప్స్ హౌస్**
**మంచిర్యాల- 504 208**
**మంచిర్యాల జిల్లా**
**తెలంగాణ**

**Cell: 09398764408**

**Email ID - jeevaswarammagazineadb@gmail.com**

**Jeevaswaram**
**Bishop's House**
Mancherial - 504 208
Mancherial Dist
Telangana State

**మా దేవుడవైన ప్రభూ! నీవు మమ్ము రక్షింపుము.**

**అన్యజాతుల నుండి మమ్ము విడిపింపుము.**

**అప్పుడు మేము సగర్వముగా నీకు వందనములు**

**అర్పించి నీ పవిత్ర నామమును సన్నుతింతుము.**

**(కీర్తన 106, 47)**

ఆగస్టు నెల

శుభవచనం బైబిల్ క్విజ్ విజేతలు

మొదటి బహుమతి

టి. సుకన్య, జెండావెంకటాపూర్

రెండవ బహుమతి

కె. తార, ఇంద్రవెల్లి

మూడవ బహుమతి

డి. రోజ, భట్వాన్‌పల్లి

బహుమతులు విచారణ గురువుల ద్వారా అందజేయబడుతాయి

ఆగస్టు నెల

ఇంద్రధనుస్సు విజేతలు

మొదటి బహుమతి

దీపరాణి, మంచిర్యాల

రెండవ బహుమతి

జి. ఆదర్శమేరి, మన్నెగూడం

మూడవ బహుమతి

డి. అమల, రాంపూర్

బహుమతులు విచారణ గురువుల ద్వారా అందజేయబడుతాయి



# తండ్రి గారి సందేశం....

## "ఇతరులను మనం యేసు ప్రభు వద్దకు తీసుకొని వస్తున్నామా?"

**క్రీస్తు నాథుని యందు ప్రియ సహోదరీ సహోదరులారా!**

ప్రియ సహోదరీ సహోదరులారా, మార్కు సువార్త 2వ అధ్యాయంలో యేసు ప్రభువు పక్షవాత రోగిని స్వస్థపరచిన అద్భుతాన్ని చదువుతాం. ఈ అద్భుతంలో కొన్ని ప్రత్యేకమైన విషయాలు ఉన్నాయి. 1. పక్షవాత రోగిని అతని స్నేహితులు మోసుకొని వచ్చి ఇబ్బందులను ఎదుర్కొని యేసు ప్రభు ముందు ఉంచారు. 2. పక్షవాత రోగి యేసు ప్రభువును స్వస్థపరచమని కోరలేదు. 3. యేసు ప్రభు పక్షవాత రోగిని నేరుగా స్వస్థపరచకముందు అతని పాపములను క్షమించాడు. 4. యేసు ప్రభువు పక్షవాత రోగిని స్వస్థపరచాడు.

ఆ స్వస్థతను గురించి మనం కొంచం లోతుగా ధ్యానిద్దాం. పక్షవాత రోగిని నలుగురు వ్యక్తులు మోసుకొని వచ్చారు. ఆ మనుష్యులు తమ స్నేహితుని యేసు నొద్దకు మోసుకొని వచ్చినప్పుడు, వారు ఒక అడ్డంకును ఎదుర్కొన్నారు. సమూహం అడ్డంగా నిలిచియుండడంతో వారు అతనిని ఆయన యొద్దకు తేలేకపోయారు. ఆ ఇల్లు జనంతో కిక్కిరిసి ఉంది.

ఆ నలుగురిలో మనం ఒకరమైతే? మనం ఏవిధంగా ప్రతిస్పందిస్తాం? "వేము చాలా ప్రయత్నించాం; ఇంటికి తిరిగి తీసుకొని వెళ్దాం పదండి" అని అనేవారమే, లేదా "జనాలు తగ్గే వరకు మన స్నేహితుని ఇంటి బయట ఉంచుదాం" – అని అనేవారము కావచ్చు. అయితే ఆ నలుగురు మనుష్యులు వీటిలో ఏ పనికి పూనుకోలేదు. తమ స్నేహితుని స్వస్థపరచేవాడు యేసే అని వారు విశ్వసించారు. యేసు ప్రభు తప్ప పక్షవాత రోగికి వేరే గత్యంతరమేమీ లేదని వారు మూడు పనులు చేశారు.

1. తమ స్నేహితుడైన పక్షవాత రోగిని కష్టపడి ఆ ఇంటి కప్పు మీదికి తెచ్చారు. పక్షవాత రోగిని ఇంటి మీదికి మోసుకొని పోవడం కష్టమే. వారు ఏ బాధలు పడ్డా, తమ స్నేహితుని ఆ ఇంటి పైకప్పు మీదికి మోసికొనిపోయారు. అంటే, కష్టతరమైన, అసాధ్యమైని భావించిన కార్యాన్ని వారు జరిగించారు.

2. వారు ఇంటి పై కప్పును విప్పారు. అక్షరార్థంగా వారు ఆ ఇంటి పై కప్పును తెరిచి తమ స్నేహితుని జీవిత సమస్యకు పరిష్కారమైన యేసు ప్రభు ముందు ఉంచారు.

3. కొంతసేపు ఈ ప్రసంగాన్ని చదువుతున్న నీవే ఆ ఇంటి యజమాని అనుకుందాం. ప్రభువు బోధను శ్రద్ధగా వింటున్న సమయంలో అకస్మాత్తుగా నీ ఇంటి కప్పు మీద నుండి శబ్దం వినబడింది. దుమ్ము, ధూళి తరువాత చెత్త, మట్టి పెళ్లలు పడసాగాయి. ఇంటి పై కప్పు నెమ్మదిగా తొలగించబడుతుంది. అప్పుడు నీవేమనుకుంటావు? ఈ కప్పును మరలా ఎవరు కప్పుతారు అని అనుకుంటావు కదా? ఆ ఇంటిని తిరిగి వారే కప్పుతారో లేదా, దానికయ్యే ఖర్చు భరించి వారే కప్పిస్తారో తెలియదు. ఈ ప్రశ్నలకు సమాధానం

ఆ నలుగురు మనుష్యులే. వారు చేసిన పని తిరిగి పూర్తి చేయాలంటే ఆ పని ఖర్చుతో కూడుకుంది. తమ స్నేహితుని యేసు నొద్దకు తీసుకురావడానికి గాను వారు దానికయ్యే ఖర్చు భరించడానికి సిద్ధపడియుండవచ్చు. తమ స్నేహితుని యేసు నొద్దకు తీసుకురావడానికిగాను వారు ఖర్చును కూడ లక్ష్య పెట్టలేదు. ఆ నలుగురు ఎంతటి అద్భుతమైన స్నేహితులు! వారు మన కెంత మాతృకగా ఉన్నారో కదా!

మనం జీవిస్తున్న సమాజంలో ప్రభువు దగ్గరకు రావలసిన జనులెవరో మనకందరికి తెలుసు. కాని, అలాంటి వారిని క్రీస్తు నొద్దకు నడిపించడానికి మనమెంత ప్రయాసపడుతున్నాం? ఒకసారి వారిని ఆహ్వానించిన తరువాత వారు ''రాము'' అంటే "ప్రయత్నించాం. ఇక ప్రయత్నించబోయేదిలేదు" అని అనుకొని ప్రయత్నాన్ని వదిలేస్తున్నామా? లేక ''జనసమూహం తగ్గేవరకు వేచియుందాం, అనుకూలమైనప్పుడే చూద్దాం" అనే అనుకుంటున్నామా? ఆత్మ పరిశీలన చేసుకుందాము. ఈ నలుగురు స్నేహితుల ప్రయత్నం మన సువార్త ప్రకటనకు గొప్ప మాతృక.

యేసు తన ముందు ఉన్న పక్షవాత రోగి శరీర వ్యాధిని మాత్రమే కాదు వాని హృదయపు నిస్సహాయ స్థితిని కూడా చూచాడు. పక్షవాత రోగి గత జీవితంలోని పాపదోషం వాని ఆత్మను, శరీరాన్ని కలచివేస్తుంది. కనుక యేసు ఆ పక్షవాయువుగల మనుష్యుని చూచి, "కుమారుడా, నీ పాపములు క్షమింపబడియున్నవని" చెప్పాడు. పక్షవాతం అనే భౌతిక సమస్య ఆత్మ సంబంధమైన సమస్యకు ప్రతిఫలంగా వచ్చినట్టు ఈ వాక్య భాగం బోధించడం లేదు అని మనం అర్థం చేసుకోవాలి. యోహాను సువార్త 9వ అధ్యాయంలో శరీర సంబంధమైన వ్యాధులకు, సమస్యలకు ఆత్మసంబంధమైన సమస్యయే ఎల్లప్పుడు కారణము కాదని యేసు ప్రభు స్పష్టంగా పుట్టు గ్రుడ్డి వానిని స్వస్థపరచే సందర్భములో చెప్పాడు. ఇక్కడ యేసు ప్రభు మొదటగా పక్షవాత రోగి గత జీవితంలోని పాపదోషమును క్షమించాడు, ఆత్మసంబంధమైన స్వస్థతను దయచేసాడు. తరువాత, అతని పక్షవాత రోగాన్ని స్వస్థపరచాడు.

ప్రియ సహోదరీ సహోదరులారా, మీరెట్టి సమస్యలతో సతమతమౌతున్నా, ప్రభువైన యేసు మీ సమస్యను పరిష్కరిస్తారు. మీరు విజయం పొందేలా ఆయన చేస్తారు. మన జీవితంలో అద్భుత కార్యం జరగాలి అనుకుంటే, మొదటిగా మనం దేవునితో మనకున్న సంబంధం ఎలాంటిదో పరిశీలించుకోవాలి. క్రైస్తవ జీవితంలో ఆత్మ సంబంధమైన ఆరోగ్యము కూడా చాలా ముఖ్యము. దేవునితో మన సంబంధం సరిగా ఉన్నప్పుడే ఎన్నడు ఎరుగని భాగ్యం మనకు లభిస్తుంది అని మనం గ్రహించాలి. మనం ధృడ విశ్వాసంతో యేసు ప్రభును చేరితే, ఆత్మ సంబంధమైన పాపం, శోధనలను, బంధకాలను అదే విధంగా, శారీరక సంబంధమైన వ్యాధులను, భౌతిక ప్రపంచంలో మనం ఎదుర్కుంటున్న ఆర్థిక ఇబ్బందులు, సమస్యలు అన్నిటిని ఆయన తీరుస్తాడు. కేవలం మనము మన కొరకు మాత్రమే కాకుండా, పక్షవాత రోగి స్నేహితుల వలె మనం కూడా ఇటువంటి సమస్యలతో బాధపడుతున్న వారిని యేసు ప్రభు వద్దకు తీసుకొని రావడానికి ప్రయత్నిద్దాం.

**జీవము గలిగిన సజీవ దేవుని జీవస్వరం**
**మనలనందరిని జీవింపజేయును గాక. ఆమెన్.**

క్రీస్తు నందు మీ తండ్రి
**బిషప్ ప్రిన్స్ అంతోని**
ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు



# ప్రార్థన

1. "అందరియెడల సాత్త్వికముగ ఉండుడు. ప్రభువు దగ్గరలోనే ఉన్నాడు. దేనిని గూర్చియు విచారింపకుడు. మీకు ఏమి అవసరమో వాని కొరకు మీ ప్రార్థనలలో దేవుని అర్థింపుడు. కాని, ఆ విధముగ అర్థించునపుడు కృతజ్ఞతాపూర్వకమైన హృదయముతో ప్రార్థింపుడు. మానవ అవగాహనకు అతీతమైన దేవుని శాంతి మీ హృదయములను, మనస్సులను యేసు క్రీస్తు నందు భద్రముగ ఉంచును" (ఫిలిప్పీ 4,5-7)

2. "నా నీతికి ఆధారమైన ప్రభూ! నేను నీకు మొరపెట్టుచున్నాను, నన్నాదుకొనుము. నేను ఆపదలో ఉన్నపుడు నీవు నన్ను కాపాడితివి. కనుక ఇపుడు కరుణతో నా వేడుకోలు ఆలింపుము" (కీర్తన 4,1)

3. "కనుక నీ భక్తులెల్లరు ఆపదలలో నీకు ప్రార్థన చేయవలయును. అప్పుడు జలప్రవాహములు పొంగివచ్చినను వారిని తాకజాలవు" (కీర్తన 32,6)

4. "ప్రభూ! నా ప్రార్థన వినుము. నా మొరను ఆలింపుము. నా కన్నీటిని అనాదరము చేయకుము. నేను నీ అనతికాల అతిథివంటివాడను, మా పూర్వులందరివలెనే నేనును స్థిరనివాసములేని పరదేశిని" (కీర్తన 39,12).

5. "కాని ప్రభువు నిశ్చయముగా నా వేడుకోలును అంగీకరించెను. నా మొర వినెను" (కీర్తన 66,19)

6. "ప్రభూ! నా మట్టుకు నేను నీకు అనుకూలమైన సమయముననే మనవి చేసికొందును. నీవు మహాకరుణ కలవాడవు. రక్షణమును దయచేయుదువు, నమ్మదగినవాడవు. కనుక నాకు ప్రత్యుత్తరమిమ్ము" (కీర్తన 69,13).

7. "ప్రభువు సియోనును పునర్నిర్మించినపుడు ఆయన మహాత్మ్యము వెల్లడియగును. ఆయన పరిత్యక్తులైన తన ప్రజల మొరలు ఆలించును. వారి వేడికోలును చెవినిబెట్టును" (కీర్తన 102,16-17).

8. "నీవు ఆయనను వేడుకొందువు, ఆయన నీ మొరాలకించును. నీవు పట్టిన వ్రతములను తీర్చుకొందువు" (యోబు 22,27).

9. "ప్రభువు దుష్టునికి దూరముగా నుండునుకాని అతడు సజ్జనుని వేడుకోలును ఆలకించును" (సామెతలు 15,29).

10. "ప్రభూ! దీనిని బట్టి మీ దాసుడు చేయు ప్రార్థనను, విజ్ఞాపనలనాలకించి, ప్రభువు చిత్తానుసారముగా శిథిలమైపోయిన మీ పరిశుద్ధస్థలము మీదికి, మీ ముఖ ప్రకారమును రానిమ్ము" (దానియేలు 9,17).

11. "ప్రభూ! నా ప్రాణములు ఎగిరిపోవుచుంగా నేను నిన్ను స్మరించుకొంటిని. నా మొర నీ పవిత్ర మందిరమున నిన్ను చేరెను" (యోనా 2,7).

12. "మీరు ప్రార్థింపుడు. ప్రార్థనలో మీరు దేనిని అడిగినను దానిని మీరు తప్పక పొందుదురు అని విశ్వసింపుడు" (మార్కు 11,24).

13. "నేను వారి కొరకు ప్రార్థించుచున్నాను. లోకము కొరకు కాక నీవు నాకు అనుగ్రహించినవారి కొరకు ప్రార్థించుచున్నాను. ఏలయన వారు నీవారు" (యోహాను 17,9).

14. "బలహీనులమైన మనకు ఆత్మ కూడ సాయపడును. ఏలయన, మనము యుక్తముగా ఎట్లు ప్రార్థింపవలెనో మనకు తెలియదు. మాటలకు సాధ్యపడని మూలుగుల ద్వారా మన కొరకై ఆత్మయే దేవుని ప్రార్థించును" (రోమీ 8,26).

14. "మీ నిరీక్షణలో ఆనందింపుడు. కష్టములో ఓర్పు వహింపుడు. సర్వదా ప్రార్థింపుడు" (రోమీ 12,12).

15. "ప్రార్థనను పట్టుదలతో చేయుడు. ప్రార్థన చేయునపుడు జాగరూకతతో ఉండుడు. దేవుని ఎడల కృతజ్ఞతాభావము కలిగియుండుడు" (కొలొస్సీ 4,2).

16. "తన ఇహలోక జీవితమున, మృత్యువునుండి తనను రక్షింప శక్తివలన దేవుని గూర్చి, యేసు ఏడ్పులతోను కన్నీటితోను పెద్దగా ఎలుగెత్తి ప్రార్థించెను. ఆయన భక్తి విధేయతలు కలవాడగుట చేతనే దేవుడు ఆయన ప్రార్థనను ఆలకించెను" (హెబ్రీ 5,7).

17. "మీలో ఎవడైన కష్టములో ఉన్నాడా? అయినచో అతడు ప్రార్థింపవలెను. ఎవడైన సౌఖ్యముగా ఉన్నాడా? ఉన్నచో అతడు స్తుతింపవలెను" (యాకోబు 5,13).

18. "పరస్పరము మీ పాపములు ఒప్పుకొనుడు. ఒకరికొకరు ప్రార్థించుకొనుడు. అప్పుడు మీరు స్వస్థులగుదురు. నీతిమంతుని ప్రార్థన మహాశక్తి మంతమైనది" (యాకోబు 5,16).

19. "నా ప్రియమిత్రుడా! నీకు సర్వదా శుభ మగునుగాక! నీ ఆత్మనందు వర్ధిల్లుచున్నట్లే, శారీరకముగా సుఖముగ ఉందువుగాక అనియు ప్రార్థించుచున్నాను" (3 యోహాను 1,2)



# విశ్వాసి జీవిత సాక్ష్యం

ప్రియ స్నేహితులారా! మన జీవిత సాక్ష్యం ఏ విధంగా ఉండాలి. ఏ విధంగా ఉంటే దేవుడు ఆమోదిస్తాడు. అసలు మన గురించి సాక్ష్యం ఇవ్వాల్సింది ఎవరు అనే విషయాలను గూర్చి ధ్యానిద్దాం. దయచేసి గుర్తు పెట్టుకోండి. దేవుని గురించి, దేవుడు చేసిన మేలులను గురించి మనమిచ్చే సాక్ష్యం కాదు. దేవుడే నీ జీవితాన్ని గూర్చి సాక్ష్యం ఇవ్వాలి. నీ జీవితాన్ని గూర్చి నీ జీవితంలో నువ్వు చేసే సత్క్రియలను గూర్చి దేవుడిచ్చే సాక్ష్యం అత్యంత ఉన్నతమైనది. విలువైనది. ఇది విశ్వాసి జీవిత చిట్టచివరి దశ కావాలి. విశ్వాస యాత్ర అనేది గుడిలో ఒక గంట కూర్చొని పోవడం కాదు. అది జీవితం మొత్తం కొనసాగాలి. భూమి మీద ప్రారంభమై, పరలోకం కొరకు కొనసాగేదే విశ్వాసి జీవిత యాత్ర. జీవితం మొత్తం అందులో ఇమిడి పోయి ఉంటుంది. దానిని గూర్చి మనం జాగ్రత్తగా ఆలోచిస్తే తనను వ్యతిరేకిస్తున్న యూదులను గూర్చి యేసుప్రభు మాట్లాడుతూ యోహాను సువార్త 3,31లో మీరు జాగ్రత్తగా గమనిస్తే ఇక్కడ ప్రభువు మాట్లాడుతూ “నన్ను గూర్చి సాక్ష్యమిచ్చు వేరొకడు కలడు. ఈయన నన్ను గూర్చి ఇచ్చే సాక్ష్యము సత్యము” గమనించండి. 36వ. వచనము. “అయితే యోహాను సాక్ష్యము కంటె నాకు ఎక్కువైన సాక్ష్యము కలదు. నేను నెరవేర్చుటకు తండ్రి ఏ క్రియలను నాకు ఇచ్చియున్నాడో, నేను చేయుచున్న ఆ క్రియలే, తండ్రి నన్ను పంపియున్నాడని నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి”. సాక్షాత్తు లోకరక్షకుడైన యేసు క్రీస్తే తనను గూర్చి తాను చెప్పుకోకుండా సాక్ష్యం అంటే “నేను నెరవేర్చుటకై తండ్రి ఏ క్రియలను ఇచ్చియున్నాడో” చూశారా! నేను చేయుచున్న క్రియలు, జీవితం వరకు

క్రియలు ఉంటాయి. దేవుడు మనకిచ్చిన ఆయుష్కకాలము మరియు మనం చేసే క్రియలు ఈ రెండింటికి సంబంధం ఉంది. ఇక్కడ యేసు ప్రభు మాట్లాడుతూ "తండ్రి నేను నెరవేర్చుటకు ఏ క్రియలను నాకు ఇచ్చియున్నాడో నేను చేయుచున్న ఆ క్రియలే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి''. కాబట్టి స్నేహితులారా! జీవిత సాక్ష్యము అంటే అది మన క్రియలకు సంబంధించినది. మన జీవితంలో మనం ప్రభు కొరకు చేసే క్రియలు, అది మన జీవిత సాక్ష్యాలు. తండ్రికి పక్షపాతము ఎంతమాత్రము లేదు. సాక్ష్యాత్తు లోకరక్షకుడు, తండ్రి అద్వితీయ కుమారుడైన యేసుక్రీస్తుకే తండ్రి కొన్ని క్రియలు ఇచ్చాడట. "జీవిత కాలంలో నువ్వు ఈ భూమి మీద శరీరదారిగా ఉండగా నా కోసం నువ్వు కొన్ని క్రియలు చేయాలి. ఆ క్రియలే నిన్ను గూర్చి సాక్ష్యమిస్తాయి". యేసుక్రీస్తు యొక్క జీవిత సాక్ష్యం చదువుతున్నా మిక్కడ, అంటే ఆయన చేసిన క్రియలు. ఆయనకు తండ్రి ఇచ్చిన క్రియలు. యేసుప్రభు ఎంత కచ్చితంగా మాట్లాడారో చూడండి. "నన్ను గూర్చి నేను సాక్ష్యం ఇయ్యడం లేదు. నేను చేసిన క్రియలే నన్ను గూర్చి సాక్ష్యమిస్తాయి.


స్నేహితులారా! సిలువ మీద ప్రాణం పోయే ముందు ఆయనకు దాహం ఏంటి? ఎన్ని దెబ్బలు తిన్నాడు, ఎంత చిత్రవధ అనుభవించాడు, ఎంత బాధ అనుభవించాడు, ఎంత వేధన అనుభవించాడు. ఆ బాధ, ఆవేధన అంతగా భరించిన ఆయన కాసేపట్లో ప్రాణం విడవబోతున్నాడు. 'ఆత్మ' తండ్రికి అప్పగించబోతున్నాడు. అలాంటి సమయంలో దాహం అంటున్నాడు. ఏంటి? దాహం తీరితే ఆయన ప్రాణం పోకుండా ఉంటుందా? అసలు ప్రాణం తిరిగి తెచ్చుకోవాలనే ఆలోచన ఆయనకుందా? ఉంటే ఆయన ప్రాణం పెడతారా? ముళ్ళ కిరీటం పెట్టారు. కొరడా దెబ్బలతో ఒళ్ళంతా చీల్చారు. పిడిగుద్దులు గుద్దారు. పొడిచారు. కాళ్ళకు, చేతులకు మేకులు దిగగొట్టారు. నాగలితో భూమిని దున్నినట్టు, ఒళ్ళంతా దున్నేశారు. ఆయనకంటూ ఏ సంతోషం లేదు, ఏ ఆనందం లేదు. అలాంటి విపత్కర పరిస్థితిలో కూడ "దాహం" అంటూ అడుగుతున్నారు. ఎందుకు అడుగుతున్నారాయన? అది తండ్రి చేయమన్న క్రియ. తండ్రి చేయమన్నాడు. రాయించాడాయన. "నాకు చేదును ఆహారముగా పెట్టిరి. నాకు చేదు చిరకను త్రాగనిచ్చిరి".

**(ఇంకా ఉంది)**

లూర్థుస్వామి,
బెల్లంపల్లి

**"ప్రభువు మంచివాడు కనుక ఆయనకు వందనములు అర్పింపుడు. ఆయన కృప కలకాలము నిలుచును".**

**(కీర్తన 107,1)**




## పునీత మార్గరేట్ మేరి అలకోక్వె

**(ఫ్రాన్సుదేశ మఠకన్య, యేసు తిరుహృదయ భక్తురాలు ఫ్రాన్సు పాలక పునీతురాలు, మతసాక్షి**
**(క్రీ॥శ॥ 1647 - 1690)**

ప్రొటెస్టెంటు మతం, జేన్సెనిజం విద్దూరంగా విస్తరంగా కతోలిక క్రైస్తవ విశ్వాసం ఇంగ్లాండులో సన్నగిల్లుతున్న రోజులవి. ఫ్రాన్సులోకూడ లైకిక రాజైన 14వ లూయి ఏలడం వల్ల 17వ శతాబ్దంలో శ్రీసభ విశ్వాస వెలుగు కొడిగట్టింది. అట్టి దుస్థితిలో ఆ వెలుగును ప్రజ్వరిల్ల చేయడానికి ఫ్రెంచి కన్యకామణియైన మార్గరేట్ మేరి అలకోక్వెగార్ని దేవుడు ఎన్నుకున్నారు. వీరినే మర్గరీత మరియమ్మ గారని కూడ పిలుస్తాం.

పునీత మార్గరేట్ మేరిమాత ఫ్రాన్సులోని బర్గండి మండలంలో యల్ హౌట్‌కౌర్ పట్టణంలో 1647 జూలై 22న జన్మించారు. తండ్రి క్లాడ్ అలకోక్వెకాగా తల్లి ఫిలిబెర్ట్ లామిన్. క్లాడ్ నోటరీ అనగా దస్తావేజులు, ఇతర ప్రమాణ పత్రాలపై ధృవీకరణ చేసేవృత్తిలో ఉండేవారు. ఆయన మరణానంతరం మార్గరేట్ మేరి తన 8వ ఏట ఛరోల్స్ పట్టణంలోని పూర్‌క్లేర్స్ పాఠశాలలో చేర్పింపబడ్డారు. తన విద్యాకాలంలోనే అయిదేళ్లు వాతపురోగంవల్ల మంచం పట్టారు. తన విద్యను మాత్రం ఎలాగోలా పూర్తిచేశారు. వారు తమ 15వ ఏటనుండే దివ్యసత్ర్పసాదమందలి ప్రభు యేసుపట్ల అపారభక్తి ప్రపత్తులు పెంపొందించు కున్నారు.

వివాహమాడ తిరస్కరించి పారె-లె-మోనియల్ పట్టణంలో నెలకొన్న విజిటేషన్ కాన్వెంటులో 1671లో ప్రవేశం పొందారు. మరుసటి సంవత్సరమే తమ 25వ ఏట కన్యస్త్రీగా మాటపట్టు స్వీకరించారు. వారికి గత 5సం॥ల నుండి అనగా వారి 20 ఏళ్ల ప్రాయం నుండే క్రీస్తు ప్రభువు తరచు వారికి దర్శనమవుతుండేవారు. 1673 డిసెంబరు 27నుండి వరుసగా ఏణ్ణర్థం పాటు మార్గరేట్ మేరి గారికి ప్రభువు కనిపించడం మొదలైంది. ఆ దర్శనాలలో ప్రభువు తన పవిత్ర హృదయం పట్ల భక్తిని వ్యాపింపజేయ ఆయమ్మ ఒక సాధనంగా పనిచేయాలని కోరారు. ఒకసారి ఆమె గాఢ ధ్యాన సముద్రంలో మునిగి ఉండగా క్రీస్తు కనిపించి తన గౌరవార్థం తొమ్మిది శుక్రవారాలలో సత్ర్పసాదంలోకొని పవిత్ర ఆరాధనా ఘడియలు పాటించాలని కోరారు. మరియు పవిత్ర హృదయ పండగను స్థాపించి ఘనంగా కొనియాడచేయాలని కూడా కోరారు. ప్రేమాగ్ని కురిపించే తమ హృదయం పట్ల గల నిందావమానాలు

తొలగింపకలగాలని ఆదేశించారు. తమ పవిత్ర హృదయ ఆశీర్వాదాలు పొందాలని చెప్పారు.

యేసుప్రభుని ఆశయాల్ని మార్గరేట్ మేరి గారు తమ మఠశ్రేష్ఠురాలమ్మ మథర్ దె సౌమెయిన్ గారికి ఎరిగించారు. ఆ ఆశయం నెరవేర్చుకై ఆయమ్మ బహుగా ప్రయత్నించారు. కాని వారి సభలోని ఒక వేదాంతులు బృందాన్ని ఒప్పించడం సాధ్యపడలేదు. వారు ప్రభు దర్శనాల్ని కూడా ఒక ఫార్సు అన్నట్టు మాట్లాడారు. ఆ సందర్భంలో మథరు గారికి ధన్యక్లాడ్ లా కొలంబియర్ యేసు సభ గురువు మద్ధతు లభించింది. ఆ స్వామి సభ కాన్వెంటుకు ఆత్మ గురువుగా ఉండేవారు. వారు ప్రభు దర్శనాలు యథార్థాలని ప్రకటించారు. ఇంతలో 1683లో ఆ వ్యతిరేక వర్గపు ప్రభావం సమసి పోయింది. పైగా అప్పుడు జరిగిన సభ సుపీరియర్ పదవికై ఎన్నికలలో విజిటేషను మఠశ్రేష్ఠురాలమ్మగా మథర్ మెలిన్ బాధ్యతలు స్వీకరించారు. వారు మార్గరేట్ మేరి ఆరు నోవిస్ మిస్ట్రెస్‌గా పదోన్నతి పొందారు. ఆ హోదాలో ఆయమ్మ తమ కాన్వెంటులో ప్రైవేటుగా యేసు పవిత్ర హృదయ పండుగను కొనియాడ ఆదేశించి 1686లో తొలిసారిగా పండుగ జరుపుకున్నారు. పత్ర్యేక ప్రార్థనలు సలిపారు. మరో రెండేండ్ల పిదప పారె-లె-మొనియల్ పట్టణంలో పవిత్ర యేసు హృదయంకు అంకితమైన అందమైన దేవళం నిర్మింపబడింది. విజిటేషను సభగల కాన్వెంటు లన్నింటిలో కూడా యేసు పవిత్ర హృదయ పండుగను కొనియాడుట ఆరంభింపబడింది. ఇలా విస్తరింపబడి మార్గరేట్ మేరి గారి ద్వారా ప్రభువు ఆశయం నెరవేరింది.

సిస్టర్ మార్గరేట్ మేరి అలకోక్వె గారు తమ 47 సం॥ల ప్రాయంలోనే 1690 అక్టోబరు 17న పారే-లె-మోనియల్ పట్టణ కాన్వెంటులోనే ప్రభు పవిత్ర హృదయంలో తమ ప్రాణాన్ని విడిచిపెట్టారు. పవిత్ర గురుపుంగవులైన పునీత జాన్ యూదెస్ గారు మరియు ధన్యక్లాడ్ లా కొలంబియేర్ యస్.జె.గారు మరియు పునీత మార్గరేట్ మేరిగారితో కలిపి ఈ ముగ్గురు "యేసు పవిత్ర హృదయ పునీతులు" అని పేర్కొనబడ్డారు. క్రీ॥శ॥ 1765లో 13వ క్లెమెంటు పరిశుద్ధ పోపుగారు యేసు పవిత్ర హృదయ పండుగను గుర్తించి శ్రీసభ యందంతట కొనియాడ ఆశించారు. ఇది మార్గరేట్ మేరి గారి 75వ బెనడిక్ట్ పోపు గారి ద్వారా మార్గరేట్ గారికి పునీత పట్టా ఇవ్వబడింది. ఫ్రాన్సు దేశంలో సమాధిగల వారి పుణ్యక్షేత్రం ప్రజల్ని విశేషంగా ఆకర్షిస్తోంది. ఫ్రాన్సు పాలక పునీతురాలుగా వారు పేరెన్నికగన్నారు. మార్గరెట్ లేక మార్గరీత అంటే ముత్యం అని అర్థం.

**ధ్యానాంశం**

**దేవుని చిత్తం చొప్పునే మార్పులన్నీ సంభవిస్తాయని మనం విశ్వసించాలి.**



# మార్కు సువార్త ధ్యానములు

గత సంచిక తరువాయి భాగం

**4.4.3.1 ఉపమానముల ఉద్దేశ్యము 4,10-12:**

సముద్ర తీరమున ఉన్న ప్రజలనుండి వైదొలగిన తరువాత ఏకాంతములో ఉన్న యేసును శిష్యులు ఉపమానార్ధము తెలియజేయమని కోరారు. యేసును విశ్వసించు వారికి ఉపమానములు దైవరహస్యములను వెల్లడి చేయును. క్రీస్తు వాక్కులో దైవరాజ్యము దాగియున్నది. క్రీస్తువాక్కును, క్రీస్తు గురించి ఆలకించటం, ఆలకించిన దానిని విశ్వసించటం, విశ్వసించిన దానిని ఆచరించటం మన జీవితాలలో దైవరాజ్యమును తీసుకొస్తుంది. కాని మొండితనముతో, మూర్ఖత్వముతో వాక్కును నిర్లక్ష్యము చేయువారు తమ జీవితములో దైవరాజ్యమును చవిచూడలేరు. మొండితనము, మూర్ఖత్వము వాక్కును గ్రహింపనీయవు. దీనినే యేసు యెషయా ప్రవక్త ప్రవచనము ద్వారా తెలియజేస్తున్నారు (యెషయా 6,9-10).

**4.4.3.2 విత్తువాని ఉపమానభావము 4,13-20:**

యేసు ఈ ఉపమానభావము ద్వారా వినువారు, చదువరులు తమను తాము ఏ రకమైన భూమికి చెందినవారో ప్రశ్నించుకోమంటున్నాడు. విత్తనము దేవుని వాక్కు, పక్షులు సాతాను, నాలుగు రకములైన భూమి దేవుని వాక్కును ఆలకించిన నాలుగు రకములైన వ్యక్తులు. దేవుని వాక్కును ఆలకించిన వెంటనే మనము దానిని స్వీకరించి, ఏకమనస్సుతో ప్రతిస్పందించి, చివరి వరకు నిలచి, మన జీవితాలలో ఫలితాన్ని చూపాలి. అపుడే మనము

ముప్పదంతలుగ, అరువదంతలుగ, నూరంతలుగ విత్తనాన్ని ఫలింపజేసిన సారవంతమైన భూమిగ నిలుస్తాము. ఆ విధంగా కాకుండా శ్రమలకు, హింసలకు భయపడి, చింతలకు, ఆందోళనలకు గురై ధనవ్యామోహ ప్రలోభాలకులోనై దేవుని వాక్యమును మన జీవితములో ఫలింపజేయకుంటే మనము త్రోవ, రాళ్లు, ముళ్ళ పొదలతో నిండిన మూడు రకాల భూముల జాబితాలో చేరుతాము.

### 4.4.4 కుంచము కింద దీపము 4,21-25

ఈ ఉపమానము ద్వారా మనము జీవితము, సందేశములను గ్రహించి, అర్ధము చేసుకొని ధ్యానించాలి. యేసు లోకమున వెలసిన వెలుగు. ఆ వెలుగులో ప్రతి ఒక్కరు పయనించాలి. ఆ వెలుగులో పయనించేవారు కూడ యేసుకు సాక్షులుగ లోకమునకు వెలుగై భూమికి ఉప్పువలె ఉండాలి. నిరంతరము మనము యేసు జ్ఞానములో అభివృద్ధి చెందాలి. లేని ఎడల మనలో ఉన్న కొద్దిపాటి యేసు జ్ఞానము తీసివేయబడుతుంది. మన జీవితములు చీకటి మయమవుతాయి. దీనినే పౌలుగారు కూడా ధృవపరుస్తున్నారు. "నా ప్రభువగు యేసుక్రీస్తును గూర్చిన జ్ఞానమునకై నేను సమస్తమును విడనాడితిని. క్రీస్తును పొందగలుగుటకై నేను అన్నిటిని చెత్తగా భావిస్తున్నాను" (ఫిలిప్పీ 3,8). మనము ఎంతగా క్రీస్తు జ్ఞానములో ఎదుగుతామో అంతగా మనలో దేవుని వృద్ధి చెందుతుంది. యేసు జ్ఞానమునకు, కృపకు మన హృదయములు, జీవితములు తెరువబడాలి. అపుడే మనము యేసు కృపతో నిండి, దీపస్తంభముపై ఉంచబడిన దీపముగ ఉండగలము. ఇతరులకు వెలుగు చూపిస్తూ మేలు చేయగలము.

### 4.4.5 పండిన పంట 4,26-29

ప్రకృతి రహస్యము ద్వారా యేసు దైవరాజ్య రహస్యమును వివరిస్తున్నారు. విత్తనము నాటబడిన తరువాత ప్రకృతీ ధర్మంగా పెరుగుతుంది, ఫలిస్తుంది. రైతు విత్తనం మొలకెత్తి పెరగటంలోని ప్రతిచర్యను గమనించక పోయినను, గ్రహించక పోయినను ప్రకృతీ ధర్మఫలమైన పంటను మాత్రం గమనించగలుగు తున్నాడు. ఆ విధముగానే దైవరాజ్యవ్యాప్తి జరుగుతుంది. మనము గమనించకపోయినను, గ్రహించకపోయినను దైవరాజ్య వ్యాప్తి ఫలితమును చూడగలము. అది దేవుని అద్భుత శక్తి. దీని ద్వారా మనము నిరుత్సాహ పడకూడదని యేసు తెలుపుతున్నాడు. దైవవాక్కును మన జీవితములలో పాటించునపుడు, ప్రకటనము చేయునపుడు ఫలితాన్ని వెంటనే చూడలేం. అంతమాత్రన నిరుత్సాహపడకూడదు. దైవచిత్త ఆచరణలో ప్రతి ఒక్కరూ పట్టుదలతో ఉండాలి. ఎందుకంటే విత్తనము ప్రకృతి ధర్మముగ మొలకెత్తి ఫలించుట ఎంత తధ్యమో, మన జీవితాలలో కూడ దైవచిత్త ఫలితము అంత నిక్కచ్చము. ఎందువలననంటే "నేను చేయుదునన్న కార్యమును చేసి తీరుదును. ఇది ప్రభువైన నా వాక్కు" (యెహెజ్కేలు 17,24) అని దేవుడు పలికాడు.

# కతోలిక బైబిల్‌లో 73 పుస్తకాలు ఉన్నాయి మరి ప్రొటెస్టంట్ బైబిల్‌లో 66 పుస్తకాలు మాత్రమే ఎందుకు ఉన్నాయి?

గత సంచిక తరువాయి భాగం

**పాత నిబంధన – యూదుల కానన్**

పాత నిబంధన పుస్తకాల కానన్ యూదులు ఎలా నిర్ణయించారో చూద్దాం. ఏవైనా పుస్తకాలు ప్రామాణికమా కదా అని నిర్ణయించడానికి నాలుగు ప్రాథమిక ప్రమాణాలు ఉన్నాయి.

1. పుస్తకాలు పంచ గ్రంథాలకు అనుగుణంగా ఉండాలి (బైబిల్‌లోని మొదటి 5 పుస్తకాలు- ఆదికాండము, నిర్గమకాండము, లేవిటికస్, సంఖ్యలు మరియు ద్వితీయోపదేశకాండము).
2. అవి ఎజ్రా కాలం (క్రీ.పూ. 400) ముందు వ్రాయబడి ఉండాలి.
3. అవి హీబ్రూలో వ్రాయబడి ఉండాలి.
4. వాటిని పాలస్తీనాలో వ్రాయబడి ఉండాలి.

యూదులు ఉపయోగించిన ఈ ప్రామాణికత ప్రకారం వారికి క్రొత్త నిబంధనలో అన్ని సువార్తలను మరియు మొదటి శతాబ్దంలో వ్రాయబడిన ఇతర లేఖనాలు ప్రామాణికం కావు. అయితే క్రీస్తుకు పూర్వం, ఎజ్రా కాలం తర్వాత గ్రీకు భాషలో వ్రాయబడిన ఇతర పుస్తకాలు కూడా ఉన్నాయి. ఈ ఏడు పుస్తకాలను కలిగి ఉన్న అలెగ్జాండ్రియన్ కానన్ పాలస్తీనాలో నివసించని యూదులచే ఆమోదించబడింది. ఈ ఏడు పుస్తకాలు తోబీతు, యూదీతు, బారూకు, సొలోమోను జ్ఞానగ్రంథము, సీరా పుత్రుడైన యేసు జ్ఞాన గ్రంథము, మొదటి మరియు రెండవ మక్కబీయుల గ్రంథములు అలాగే దానియేలు మరియు ఎస్తేరు పుస్తకాలలోని అదనపు కీర్తనలు. ఈ పుస్తకాలను కతోలిక సంఘం "డ్యూటెరో కానన్" (Deutero Canon) అనగా రెండవ కానన్ అని మరియు ప్రొటెస్టంట్లు "అపోక్రిఫా" అనగా దాచిన/ అస్పష్ట గ్రంథాలు అని పిలుస్తారు.

**ఏడు పుస్తకాలు మరియు వాటి ప్రామాణికతపై అభ్యంతరాలు – నిజాలు**

ఈ ఏడు పుస్తకాలపై అభ్యంతరాలను కొన్ని క్రైస్తవ సంఘాలు లేవనెత్తుతున్నాయి. కొత్త నిబంధన ఈ వివాదాస్పద పుస్తకాలను ఎన్నడూ ప్రస్తావించలేదని అందుకే అవి వారు వాదిస్తున్నారు. కానీ ఆ వాదన సరైనది కాదు. ఎందుకంటే, ఉపదేశకుడు (ప్రసంగి) మరియు ఎజ్రా పుస్తకాలు కొత్త నిబంధనలో ఒక్కసారి కూడా ప్రస్తావించబడలేదు. అలాగైతే, ఉపదేశకుడు (ప్రసంగి) మరియు ఎజ్రా పుస్తకాలు ప్రామాణిక పుస్తకాలు కాకూడదు. కాని, కొత్త నిబంధనలో ఈ ఏడు పుస్తకాల గురించి చాలా సూచనలు, ప్రస్తావనలు ఉన్నాయి.

ఉదాహారణలే

**సొలోమోను జ్ఞానగ్రంథము 2:12-20**

11. మన బలవే మనగొప్ప. లోకములో దౌర్బల్యమునకు తావులేదు. 12. నీతిమంతుడైన నరుని పీడను వదిలించుకొందము. ఉచ్చులుపన్ని అతనిని కూలద్రోయుదము, అతనికి మన కార్యములు గిట్టుటలేదు. మనము ధర్మశాస్త్రములను, పూర్వాచారములను పాటించుటలేదని అతడు మనలను నిందించుచున్నాడు. 13 తాను దేవుని అనుభవమునకు

తెచ్చుకొనెననియు, తాను దేవుని బిడ్డడననియు అతడు చెప్పుకొనుచున్నాడు. 14. అతని పోకడలు మన భావములకు విరుద్ధముగానున్నవి కావున అతనినెంత మాత్రము సహింపరాదు. 15. అతడు ఇతరుల వంటివాడుకాదు. వాని చెయిదములు చోద్యముగానున్నవి. 16. అతని దృష్టిలో మనము చలామణికాని నాణెముల వంటి వారలము. మన కార్యములు అశుద్ధమువలె నింద్యములైనవి. పుణ్యపురుషులు ఆనందముతో మరణింతురని అతని వాదము. దేవుడు తనకు తండ్రియని అతడు గొప్పలు చెప్పుకొనుచున్నాడు. 17. అతని పలుకులు యదార్థమేనేమో పరిశీలింతము. అతని మరణము ఏ తీరున ఉండునో చూతము. 18. నీతిమంతుడు దేవుని కుమారుడౌనేని దేవుడతని కోపు తీసికొనును. శత్రువుల బారి నుండి అతనిని కాపాడును. 19. కనుక అతనిని క్రూరముగా అవమానించి, హింసించి, పరీక్షకు గురిచేయుదము. అతని శాంత భావమేపాటిదో, సహనభావమెంత గొప్పదో, పరీక్షించి చూతము. 20. అతనిని నీచమైన చావునకు గురిచేయుదము. దేవుడే తనను రక్షించునని అతడు చెప్పుకొనుచున్నాడుకదా! అది ఎంత నిజమో చూతుము.

**మత్తయి 27:41-43**

41. అలాగే ప్రధానార్చకులు, ధర్మశాస్త్ర బోధకులతోను, పెద్దలతోను కలసి 42. "ఇతను ఇతరులను రక్షించెనుగాని, తనను తాను రక్షించుకొనలేడాయెను. ఇతడు యిస్రాయేలీయుల రాజుగదా! ఇపుడు సిలువ నుండి దిగిరానిమ్ము, అపుడు మేము విశ్వసింతుము" అని హేళన చేసిరి. 43. "ఇతడు దేవుని నమ్మెను. 'నేను దేవుని కుమారుడను' అని చెప్పెను. కనుక దేవుని కిష్టమైన, ఇతనిని ఇప్పుడు రక్షింపనిమ్ము" అనిరి. హెబ్రీయులు 11:35; 2 మక్కాబీయుల గ్రంథం 7వ అధ్యాయం. యూదుల చట్టాన్ని మీరనందుకు దుష్ట రాజుచే తల్లి మరియు ఆమె ఏడుగురు కుమారులు చంపబడ్డారు. దీనిని హెబ్రీయులు 11:35లో చూస్తాము.

ప్రకృతి ఆరాధనకు సంబంధించి రోమీ 1:19-25లో ప్రస్తావించబడిన దానిని సొలోమోను జ్ఞానగ్రంథము 13వ అధ్యాయములో చూస్తాము.

యోహాను 10:22లో యేసు స్వయంగా ప్రస్తావించిన ఆలయ ప్రతిష్ఠ 1 మక్కబీయుల గ్రంథం 4:55-59లో చూడవచ్చును. కానీ ఈ విషయాలు ప్రొటెస్టంట్ బైబిల్లో లేవు.

**తరువాయి భాగం వచ్చే సంచికలో**

**"దేవునికి నీవు అనిన ఇష్టము కనుక నీవు దేనికి భయపడకుము".**
(దానియేలు 10,19)

# శుభవచనం బైబిల్ క్విజ్

**ఓబద్యా 1 అధ్యాయం; యోనా 1-4 అధ్యాయాలు**

పేరు ............................ఇంటి పేరు.......................విచారణ .............................

ఫోన్ నెంబర్.................................

## I. క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి

1) వారు చీట్లు వేయగా ............................................................ పేరు వచ్చెను.

2) ఇది ................................................................... ప్రవచనము.

3) ................................... నియమించిన ప్రకారము ఒక పెద్ద .................... యోనాను మ్రింగివేసెను.

4) .......................................................... ఆ ప్రజలు చేసిన కార్యములను చూచెను.

5) ప్రభువు నుండియే ....................................................... లభించును.

6) దానిని దాటి పోవుటకు ............................................................ పట్టును.

7) నీ .............................................................. వర్గము నిన్ను మోసగించెను.

8) నేను ........................................................... కంటె చచ్చుటయే మేలని పల్కెను.

9) నీ .............................................................. నీ నెత్తి మీదికే వచ్చును.

10) నీవా పెద్ద నగరమైన .................................................. వెళ్లి దానిని మందలింపుము.

11) .......................................... భయపడి ఒక్కొక్కడును తన ................................. ప్రార్థన చేసిరి.

12) యోనా దానిని చూచి మిగుల ........................................................................ .

13) నీనెవె పౌరులు ............................................................ మాట నమ్మిరి.

14) దానిలో అభము శుభము తెలియని వారు .................................. కంటె ఎక్కువ మందియే ఉన్నారు.

15) బెన్యామీను వంశజులు ...................................................... గెల్తురు.

16) ఎల్లరును ................................................... మొర పెట్టవలెను.

17) నీ పొగరు నిన్ను ............................................................ పట్టించినది.

18) స్వర్గాధిపతియైన ........................................................ పూజించు వాడను.

19) ప్రభూ! నా .................................. నేను నీకు మొరపెట్టగా నీవు నా ..........................వింటివి.

20) నీవు ........................, ........................ గల దేవుడవు సులభముగా ........................ కావు.

21) .............................................. నేను ఎల్లజాతులకును తీర్పు విధించు రోజు వచ్చుచున్నది.

22) యోసేపు వంశజులు ........................................................... యగుదురు.

23) నా జనులు ............................... పాలయిన రోజున నీవు వారి నగరమును ప్రవేశించి యుండరాదు.

24) .................................................................... వీరులు భీతి చెందుదురు.


25) సూర్యుడు ఉదయించిన పిదప ........................................ తూర్పు నుండి వేడిగాలి తోలించెను.

**శుభవచనం బైబిల్ క్విజ్ జవాబు పత్రాన్ని విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలో గానీ అక్టోబర్ నెల 20వ తేదీలోపు మాకు పంపించాలి.**

**వచ్చే నెల పాఠ్యాంశం: మీకా గ్రంథం 1-7 అధ్యాయం**

# ఇంద్రధనుస్సు

పునీత అస్సీసిపుర ఫ్రాన్సీస్ తన యొక్క ఆధ్యాత్మిక జీవితాన్ని చాలా మట్టుకు ప్రకృతితో గడిపి, పర్యావరణాన్ని తనవైపు ఆకర్షించుకొని, నేడు పర్యావరణ మధ్యస్థ పునీతుడిగా పిలువబడుతున్నారు. ప్రకృతి అందాలలో తేలియాడుతున్న పునీత అస్సీసి పుర ఫ్రాన్సీస్ గారి చిత్రాన్ని రంగులమయం చేద్దాం.



**పేరు:..................................వయస్సు........తరగతి........స్థలం................**

**సూచన :**

1. కేవలం 15 సం॥ల లోపు పిల్లలే ఈ పోటీలో పాల్గొనాలి.
2. రంగులు నింపిన చిత్రాన్ని మీ విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలోగానీ అక్టోబర్ నెల 20వ తేదీలోపు మాకు పంపించాలి.



# "పిల్లలూ! యేసయ్య మిమ్మలను పిలుస్తున్నాడు"

**ప్రియమైన చిన్న బిడ్డలారా....**

"కుమారా! నీవు చేయు పనులన్నింట వినయముతో మెలగుము. బహుమతులిచ్చు వానికంటె గూడ వినయవర్తనుని నరులు అధికముగా మెచ్చుకొందురు. నీవెంత అధికుడవో అంత వినయవంతుడవు కమ్ము. అప్పుడు ప్రభువు మన్ననను పొందెదవు (సీరా 3,17-18).

ప్రియమైన చిన్ని బిడ్డలారా! దేవుడు ప్రతీ క్షణం మనతో ఉండి, మనలో ఉండి మనలను చూస్తూ ఉన్నాడు అని మనకు తెలుసు. మరి, పరలోకమందున్న ఆ దేవుని మన్ననను మీరు పొందాలంటే వినయం కలిగి మనలను మనము తగ్గించుకొని జీవించాలి.

"అంతట యేసు వారితో నజరేతునకు తిరిగి వచ్చి, తల్లిదండ్రులకు విధేయుడై ఉండెను" (లూకా 2,51). చిన్ని బిడ్డల ప్రియమైన స్నేహితుడైన బాలయేసు కూడా తన తల్లిదండ్రులకు విధేయుడై జీవించి మీకు మార్గదర్శిగా ఉన్నారు. అప్పుడు బాలయేసు యొక్క జీవితం ద్వారా మీరు నేర్చుకోవల్సిన ముఖ్యమైన లక్షణం వినయం కలిగి జీవించుట. తల్లిదండ్రులకు, గురువులకు, పెద్దలకు, ఉపాధ్యాయులకు అన్ని విషయాల్లో తోడ్పడుతూ వారిని గౌరవిస్తూ వినయం కలిగి జీవించినప్పుడు పరలోకపు తండ్రి నుండి మీరు మన్ననను, గొప్ప బహుమతులను పొందుతారు. చిన్న పిల్లలైన మీరు దేవునికి ఎంతో ఇష్టమైనవారు. పరలోక రాజ్యము మీ సొంతము అని దేవుడు మనతో మాట్లాతున్నారు. మరి, ఆ పరలోక రాజ్యములో చేరి, ప్రభువునకు ఇష్టమైన బిడ్డలుగా జీవిస్తూ, ఆయన మన్ననను పొందాలంటే వినయము కలిగినవారమై జీవించాలి.



# నిజమైన స్వాతంత్ర్యం

‘‘జీవితంలో మనము ఎప్పుడూ ఒంటరివారము కాము”, మన జీవిత ప్రయాణంలో ప్రతిరోజు, ప్రతీక్షణం యేసుప్రభు మనతో ఉన్నారు. స్వాతంత్రులైన దేవుని బిడ్డలుగా జీవించుటకు ఆయన మనలను పేరు పెట్టి పిలిచి, ఎన్నుకున్నారు.

– ప్రార్థనాపూర్వకముగా, ప్రేమపూర్వకముగా మనము మన జీవితాలను ప్రభువైపు మలచుకొని, ఆయన స్వాత్రంత్ర్యంలో జీవించుటకు కావల్సిన ధైర్యం మరియు శక్తిని ప్రసాదించుమని ప్రభువును వేడుకుందాం. “మార్గము, సత్యము, జీవమునైన” యేసుతో కలిసి పయనించుదాం.

**పునీత జాన్‌పాల్ 2**

ప్రియమైన యవ్వనస్తులారా! స్వాతంత్రం అనేది ఒకరి జీవితములో చాలా ముఖ్యమైనది. ఈ ప్రపంచములో ఎవ్వరునూ తమ స్వాతంత్రమును కోల్పోవుటకు ఇష్టపడరు. ప్రతీ ఒక్కరు తమ స్వాతంత్రాన్ని కాపాడుకొనుటకు కృషి చేస్తారు. “బంగారు పంజరము బంధీగా ఉండుట కంటే వీధులలో స్వేచ్ఛగా జీవించుట మేలు” అనునది మనకు సుపరితమైన నానుడి. కాబట్టి, స్వాతంత్ర్యం అనేది మన జీవితాలలో చాలా విలువైనది, యవ్వనస్తుల జీవితంలో ఇది మరింత ఎక్కువ ప్రాముఖ్యత కలిగి ఉన్నది. మన జీవితములో స్వాతంత్ర్యం అనేది ఎంత ముఖ్యమైనదో, “నిజమైన స్వాతంత్ర్యం అంటే ఏమిటి?” అని తెలుసుకోవడం కూడా అంతే ముఖ్యం. స్వాతంత్ర్యం అంటే మన

జీవితాన్ని ఇష్టానుసారంగా జీవించడం అనే దురభిప్రాయం మనలో చాలా మందిలో ఉంది. చాలా మంది యవ్వనస్తులు ఇష్టానుసారంగా జీవించేటప్పుడు అడ్డుపడే వారిని చూసి వారు తమ స్వాతంత్ర్యానికి భంగం కలిగిస్తున్నారు అని భావిస్తున్నారు. ఈ విధంగా గురువులను, బంధువులను, తమ తల్లిదండ్రులను కూడా అడ్డుగా భావిస్తున్నారు. అందుకే "నిజమైన స్వాతంత్ర్యం అంటే ఏమిటి అని తెల్సుకొనుట చాలా అవసరం".


"మీరు సత్యమును గ్రహించెదరు. సత్యము మిమ్ము స్వతంత్రులను చేయును" (యోహాను 8,32). "సత్యము" అంటే ఏమిటి అని తెలుకోగలిగినప్పుడే మనము మన జీవితాలను స్వాతంత్ర్యంగా సాగించగలుగుతాము. యేసు ప్రభు యోహాను 14,6లో "నేనే మార్గము, సత్యము, జీవమునై ఉన్నాను". అని ఎంతో స్పష్టంగా మనతో మాట్లాడుతున్నారు. యేసే సత్యము అని తెలుసుకొనగలవారు తమ జీవితాలను పూర్తి స్వాతంత్ర్యంలో సాగించగలరు. పునీత జాన్‌పాల్ 2 గారు చెప్పినట్లు ఆయనలోని సత్యమును తెలుసుకొనుటకు మనము మన జీవితాలను ఆయన వైపునకు ప్రార్థనాపూర్వకముగా, ప్రేమ పూర్వకముగా మలచుకోవాలి. సత్యము గురించి తెల్పువారు, మాట్లాడువారు అనేకులు ఉన్నారు. కానీ, "నేనే సత్యము" అని చెప్పిన వారు కేవలం యేసుప్రభు మాత్రమే ఆ సత్యమే మనలను స్వాతంత్ర్యులను చేస్తుంది. నేటి కాలంలో యువత, డ్రగ్స్, మద్యం, అనుమానాస్పద స్వభావం మొదలగునవి ఎన్నో రకాల బంధనాలకు, శక్తులకు లోబడి జీవిస్తున్నారు. వీటి నుండి విముక్తి పొందుటకు, దేవుడు ఎల్లప్పుడు మన యందు, మనతోపాటే జీవిస్తున్నారు అని గ్రహించాలి. ఇది గ్రహించినప్పుడే మనము ఈ ప్రలోభాలు మరియు బంధనాల నుండి విముక్తులము అవుతాము.


ఈ విధంగా దేవుని బిడ్డలుగా మన స్వాతంత్ర్యాన్ని ఆస్వాధించి జీవించు మనకు సాధ్యమవుతుంది. ఇలా జీవించడం చాలా మందికి కొంచెం కష్టంగా అనిపించినా, ఇదే నిజమైన జీవితమని, చిరకాలం శాంతి సమాధానమిచ్చే యేసు ప్రభు మన కోసం ఏర్పాటు చేసిన కలలు కనిన జీవితమని మనం అర్థం చేసుకోవాలి. పునీత జాన్‌పాల్ 2 గారు చెప్పినట్లు ఈ స్వాతంత్ర్యంలో జీవించుటకు మనకు ధైర్యం మరియు శక్తి చాలా అవసరము. కాబట్టి, దేవుని సాన్నిధ్యాన్ని గ్రహించి, దేవుని బిడ్డలుగా ఆయన స్వాతంత్ర్యాన్ని ఆస్వాధిస్తూ జీవిద్దాం.

**"ఆయన పీడితులకు న్యాయము చేకూర్చి పెట్టును. ఆకలి గొనిన వారికి అన్నము పెట్టును".**

(కీర్తన 146,7)

# బైబిల్ దృశ్యమాలిక


ప్రతిసారి అరిష్టం కలిగినప్పుడెల్లా ఇశ్రాయేలు ప్రజలను వదలటానికి ఫారో అనుమతించాడు.
కానీ, మోషే ప్రార్థన వలన ఆ అరిష్టం తొలగిపోగానే మళ్లీ అతడు మనస్సు కఠిన పరచుకొన్నాడు.
పదియవ పర్యాయం మాటమార్చావు! "ఇశ్రాయేలు నేను ఎన్నుకున్న జాతి వారిని పోనియ్యకుంటే నీ తొలి సంతతిని నాశనం చేస్తాను". యెహోవా చివరి హెచ్చరిక ఇది.
వెళ్లిపో, నీ ముఖం ఇంకెప్పుడూ ఇక్కడ చూపకు మళ్లీ వస్తే చస్తావు.
!!
తన జనులతో "మోషే"
ఈ రాత్రి దేవుని దూత ఖడ్గం చేబూని ఈజిప్టులో దిగుతున్నాడు. ఒక ఏడాది వయస్సుగల గొర్రెపిల్లను చంపి దాని రక్తంతో మీ ద్వారబంధములను తడపండి. దాని మాంసం కాల్చి తినండి!
ఆ రాత్రి ......
ఇది యెహోవా యొక్క పాస్కాబలి
త్వరపడండి మనకిప్పుడు విముక్తి కల్గుతుంది


అదే సమయంలో
ఫారో భవనంలో
చూడండి, మా
ఒకే ఒక్కడ కొడుకు
దేశమంతటా ఒకే
ఏడుపు వినబడ్తుంది.
మన అందరి తొలి
సంతానం చంపబడ్డారు
??


హెబ్రీయులందరిని
త్రోసివేయండి.

# జూలై - శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు

**ఆమోసు 1-9 అధ్యాయాలు**

1) సియోను (1,2)

2) కర్మెలు (9,3)

3) నలువది (2,10)

4) ప్రభువైన దేవుడని (4,13)

5) చెడ్డను, మంచిని (5,14)

6) గొఱ్ఱెల కాపరినైన (7,15)

7) ధర్మశాస్త్రమును (2,4)

8) ప్రవచనము (2,12)

9) కర్మెలు (1,2)

10) జాతులన్నిటిలోను(3,2)

11) పాపములు, దోషములు (5,12)

12) న్యాయమును విషముగా (6,12)

13) యాకోబు (7,2)

14) వాక్కునకే (8,11)

15) దేశమునకు (9,14)

16) జీవమును (5,6)

17) సిరియావాసులు (1,5)

18) రేయినిగా (4,13)

19) దహనబలులను, ధాన్యబలులను (5,22)

20) యిస్రాయేలీయులను (7,8)

21) పదియవ (4,4)

22) జనము (7,5)

23) ఆమోను (1,1)

24) ఆలోచనలను (4,13)

25) జలములను (5,8)

**వచ్చే నెల పాఠ్యాంశం: మీకా గ్రంథం 1-7 అధ్యాయం**

# శుభాకాంక్షలు అందించండి



**జన్మదినం, వివాహము, వివాహ వార్షికోత్సవ, విచారణ పండుగలను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేయాలనుకునేవారికి ఇదొక సదావకాశం. మీరు మీ ఫోటోను, ప్రచురించవలసిన వార్తను పంపించినట్లయితే మేము మీ తరుపున ఈ మాసపత్రికలో శుభాకాంక్షలు ప్రచురిస్తాము.**

బ్లాక్ & వైట్ ఫుల్ పేజీ రూ. 1000/–

బ్లాక్ & వైట్ ఆఫ్ పేజీ రూ. 500/–

బ్లాక్ & వైట్ క్వాటర్ పేజీ రూ. 250/–

ఈ సదావకాశమును వినియోగించుకొని మీ కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలియజేయండి.

**వివరాలకు సంప్రదించండి**

9440874028

**రచయితలారా, గమనించండి ! వెంటనే రచనలు పంపండి!**

ఆధ్యాత్మిక స్ఫూర్తినిచ్చే రచనలు, కథానికలు, కవితలు, పిల్లల కథలు, మన విశ్వాసం గురించిన వివిధ అంశాలపై సామాజిక స్ఫూర్తినిచ్చే రచనలు వెంటనే పంపండి. **మీ రచనలు ప్రతినెల 12వ తేదిలోగా చేరాలి.** అలస్యంగా వచ్చే రచనలు పరిశీలింపబడవు.

**వివరాలకు సంప్రదించండి**

9398764408

**ఈ పత్రికను పొందాలనుకునే వారు మీ వివరాలు, అడ్రస్ మాకు పంపించండి**

**వార్షిక చందా 120 రూ॥లు**

**మా అడ్రస్**

**జీవస్వరం**

బిషప్స్ హౌస్, మంచిర్యాల – 504 208

మంచిర్యాల జిల్లా, తెలంగాణ

Cell : 9398764408, e-mail : jeevaswarammagazineadb@gmail.com